# అజో-విభో-కందాళం ఆహ్వానం

(Appajosyula-Vishnubhotla-Kandalam Foundation)

## చీరాల కళాసమాఖ్య సహకారంతో

**14వ వార్షిక సాహితీ సాంస్కృతిక సదస్సులు, రాష్ట్రస్థాయి**

**"కథా - నాటిక" పోటీలు**

**ప్రతిభామూర్తి జీవితకాల సాధన పురస్కారం**

(Pratibhamurthi Lifetime Achievement Award Function)

**మరియు**

**పుస్తకావిష్కరణలు**

**వేదిక**

**ఎన్.ఆర్.అండ్ పి. మునిసిపల్ హైస్కూల్, చీరాల**

**జనవరి 4, 5, 6, 7 తేదీలలో**

**2007**

నూతన సంవత్సర - సంక్రాంతి

శుభాకాంక్షలతో

**అజో-విభో-కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు**

మరియు

**చీరాల కళాసమాఖ్య సభ్యులు**

Please visit our website : http://www.avkf.org

**జనవరి 4, 2007 (గురువారం)**

(సా. గం. 5.30 నుంచి 6.30 వరకు)

## స్వాగత వచనాలు
### కథా-నాటిక పోటీల ప్రారంభ సభ

**డా. డి.యస్.యన్.మూర్తి**

ఆహ్వాన సంఘ కన్వీనర్

సభాధ్యక్షులు : **డా.రాయని హనుమంతరావు**

చీరాల కళాసమాఖ్య గౌరవాధ్యక్షులు

జ్యోతి ప్రజ్వలన – సభా ప్రారంభకులు :

**శ్రీమతి నాగలక్ష్మి శ్యామల కుమారి**

ఛైర్ పర్సన్, చీరాల మునిసిపాలిటి

ముఖ్య అతిథి : **శ్రీ సుంకర సాయిబాబు**

డిప్యూటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్, చీరాల

గౌరవ అతిథి : **శ్రీ ఈదర హరిబాబు**

అధ్యక్షులు, ఎన్.టి.ఆర్. కళాపరిషత్, ఒంగోలు

వక్తలు : **శ్రీ కొల్లిపర పాండురంగారావు**

లలిత కళానిధి, చీరాల

కథా నాటికల పుస్తకావిష్కరణ – ఆవిష్కర్త :

**శ్రీ గన్నిశెట్టి వెంకటేశ్వరరావు,**

ప్రముఖ నాటక రచయిత, గురజాల

## పోటీ నాటికల ప్రదర్శన

**రా. 6.45**

**‘కుంటిసాకు’**

కథా రచయిత/నాటకీకరణ : సి.హెచ్.రామకృష్ణరాజు

దర్శకత్వం : టి.వి.మణికుమార్

ప్రదర్శకులు : కందుకూరి కళాసమితి, ధవళేశ్వరం

**రంగస్థల జీవితకాల సాధన సేవామూర్తి పురస్కారం-1**

**పదివేల రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రము**

**రా. 8.15**

**‘మూడో జన్మ’**

కథా రచయిత : టి.పతంజలి శాస్త్రి

నాటకీకరణ/దర్శకత్వం : ఆర్.భరద్వాజ

ప్రదర్శకులు : అల్లురామలింగయ్య కళాపరిషత్, ఒంగోలు

**రా. 9.30**

**‘చినుకు’**

కథా రచయిత : కీ.శే.రాచకొండ విశ్వనాథశాస్త్రి

నాటకీకరణ : శ్రీ సాయి బ్రహ్మానందం గొర్తి

దర్శకత్వం : అయ్యల సోమయాజుల గోపాలకృష్ణ

ప్రదర్శకులు : నాట్యభారతి, విశాఖపట్నం

## జనవరి 5, 2007 (శుక్రవారం)

## సదస్సు-1

### రంగస్థలం మీద తెలుగుకథ, నవల,ఇతర సాహిత్య ప్రక్రియలు

**ఉ. 10 గం. నుండి 1.00 వరకు**

అధ్యక్షులు : **డా॥ సూరం శ్రీనివాసులు,** ప్రిన్సిపాల్
గోరంట్ల వెంకన్న ఓరియంటల్ కాలేజి, తిమ్మసముద్రం

పరిచయం : **శ్రీ వై.యస్.క్రిష్ణేశ్వరరావు,** పొన్నూరు

వక్తలు : **1. రంగస్థలం మీద తెలుగు కథ**
శ్రీ కందిమళ్ళ సాంబశివరావు, చిలకలూరిపేట
**2. రంగస్థలం మీద తెలుగు నవల**
శ్రీ నగ్నముని, హైదరాబాద్
**3. రంగస్థలం మీద ఇతర సాహిత్య ప్రక్రియలు**
**– రేడియో నాటక రచన**
శ్రీ జీడిగుంట రామచంద్రమూర్తి, హైదరాబాద్

## సదస్సు-2

### సమకాలీన తెలుగు నాటకరంగం-పోటీ నాటకాలు

**మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు**

అధ్యక్షులు : **శ్రీ ఐ.వి.ఆచారి,** రంగస్థల నటులు, దర్శకులు, కారంచేడు

వక్తలు : **1. పోటీ నాటకాలు–నాటకరచన**
శ్రీ ఎం.వి.యస్.హరనాథరావు, ఒంగోలు
**2. దర్శకత్వ పోకడలు** శ్రీజి.యస్.ఆర్.కె.శాస్త్రి, హైదరాబాద్
**3. నటనారీతులు** శ్రీ ఎం.ప్రసాద మూర్తి, రాజమండ్రి
**4. పోటీల నిర్వహణ–ఓ సమీక్ష** శ్రీ బి.పూర్ణ, గుంటూరు

## సభా కార్యక్రమం

**సా. 6 గం. నుండి 6.30 వరకు**

సభాధ్యక్షులు : **శ్రీ సంక్రాంతి వెంకటకృష్ణ**
కమీషనర్, చీరాల మునిసిపాలిటి

ముఖ్యఅతిథి : **శ్రీ వడలి రాధాకృష్ణ**
మేనేజర్, ఐ.టి.సి.లిమిటెడ్, చీరాల విభాగం

గౌరవఅతిథులు : **శ్రీ వై.సత్యనారాయణ**
మాజీ ఉపాధ్యక్షులు, చీరాల మునిసిపాలిటి
**డా॥ మండవ బసవేశ్వరరావు**
ప్రముఖ వైద్యులు, చీరాల
**డా॥ దాసరి బాలశంకర రావు,** ప్రముఖ వైద్యులు, చీరాల

## పోటీ నాటికల ప్రదర్శన

**సా. 6.45**

### 'గెజిటెడ్ ఆఫీసర్'

కథా రచయిత/నాటకీకరణ : కాశీ విశ్వనాథ్
దర్శకత్వం : పి.బాలాజీ నాయక్
ప్రదర్శకులు : చైతన్య కళాస్రవంతి, విశాఖపట్నం

## జనవరి 5, 2007 (శుక్రవారం)

**రంగస్థల జీవితకాల సాధన సేవామూర్తి పురస్కారం-2**
**పదివేల రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రము**

**సా. 8.15**

### 'పదరంగంలో చదరంగం'

కథా రచయిత
నాటకీకరణ/దర్శకత్వం : ఎం.పి.కన్నేశ్వరరావు
ప్రదర్శకులు : నన్నపనేని వెంకట్రావ్ మెమోరియల్ ఆర్ట్స్, తెనాలి

**సా. 9.30**

### 'పురుషోత్తముడి ఫొటో'

కథా రచయిత : యండమూరి వీరేంద్రనాథ్
నాటకీకరణ : మిక్కిలి ఫ్రాన్సిస్
దర్శకత్వం : మోహన్ సేనాపతి
ప్రదర్శకులు : విద్యానగర్ కల్చరల్ అసోసియేషన్, హైదరాబాద్

## జనవరి 6, 2007 (శనివారం)

**సదస్సు-3**

### సమకాలీన పరిస్థితులలో తెలుగు పద్యనాటకం

**ఉ. 10.00 గం. నుండి 1.00 వరకు**

అధ్యక్షులు : **శ్రీ వెల్లంపల్లి దాశరథి**
రిటైర్డ్ తెలుగు భాషోపన్యాసకులు, చీరాల

వక్తలు : **1. పద్య నాటక రచన-వ్యావహారిక భాష**
డా॥ మీగడ రామలింగస్వామి, విశాఖపట్నం

**2. నేటి పద్యనాటకం-ప్రదర్శన ప్రయోగాలు**
శ్రీ బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి, హైదరాబాద్

**3. తెలుగు పద్యనాటకంలో సంగీతం-ఓ సమీక్ష**
శ్రీ జి.యస్.యన్.శాస్త్రి, హైదరాబాద్

### సభా కార్యక్రమం

**సా. 6.00 గం. నుండి 6.30 వరకు**

సభాధ్యక్షులు : **శ్రీ డి. శ్రీరామమూర్తి**
ప్రఖ్యాత ఆయుర్వేద వైద్యులు, హైదరాబాద్

ముఖ్యఅతిథి : **డా॥ గోరంట్ల సుబ్బారావు**
అధ్యక్షులు, ఐ.ఎం.ఎ. చీరాల

గౌరవ అతిథి : **శ్రీ.ఎన్.ఆర్.కె.శర్మ**
మండల రెవిన్యు ఆఫీసర్, చీరాల

ప్రత్యేక అతిథి : **శ్రీమతి సలగల నిర్మలాకుమారి**
ఉపాధ్యక్షులు, చీరాల మునిసిపాలిటి

## జనవరి 6, 2007 (శనివారం)

### పోటీ నాటికల ప్రదర్శన

**సా. 6.45 గం.**

### 'అటో ఇటో అంతేనా'

| | | |
|---|---|---|
| కథా రచయిత | : | తులసి బాలక్రిష్ణ |
| నాటకీకరణ | : | వై. సాయిబాబా |
| దర్శకత్వం | : | ఎం.ప్రసాదమూర్తి |
| ప్రదర్శకులు | : | కళావాణి, ఉభయగోదావరులు. |

**సా. 7.45**

### రంగస్థల జీవితకాల సాధన సేవామూర్తి పురస్కారం-3
### పదివేల రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రము

**సా. 8.15**

### 'జీవని'

| | | |
|---|---|---|
| కథా రచయిత | : | వి. చంద్రశేఖర రావు |
| నాటకీకరణ | : | కె.వి.ఆర్.విజయకుమార్ |
| దర్శకత్వం | : | ఎస్.ఎం.బాషా |
| ప్రదర్శకులు | : | కల్పనా కళానికేతన్, నరసరావుపేట |

**సా. 9.30**

### 'ఏకాకి నౌక చప్పుడు'

| | | |
|---|---|---|
| కథా రచయిత | : | చిలుకూరి దేవపుత్ర |
| నాటకీకరణ | : | వల్లూరి శివప్రసాద్ |
| దర్శకత్వం | : | గంగోత్రి సాయి |
| ప్రదర్శకులు | : | అరవింద ఆర్ట్స్, తాడేపల్లి |

## జనవరి 7, 2007 (ఆదివారం)

**ఉ. 10.00 గం. నుండి 1.00 వరకు**

### ప్రతిభామూర్తి పురస్కార గ్రహీత

### శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రిగారి కృషి-సమాలోచన సభ

అధ్యక్షులు : **శ్రీ ధారా రామనాథ శాస్త్రి,** ఒంగోలు

ధూళిపాళ - నటనారంగం

వక్తలు : **శ్రీ వేమూరి రామయ్య,** గుంటూరు
**శ్రీ బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి,** హైదరాబాద్
**శ్రీ కె.యస్.టి.శాయి,** బాపట్ల
**శ్రీ జి.యస్.యన్.శాస్త్రి,** హైదరాబాద్

ధూళిపాళ - ఆధ్యాత్మిక రంగం

**శ్రీ జి.వి.దత్తప్రసాద్,** గుంటూరు

**శ్రీ తంగిరాల శ్రీనివాస్,** గుంటూరు

ప్రత్యేక సంచికావిష్కరణ

**ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ**

**జనవరి 7, 2007 (ఆదివారం)**

**సా. 6.00 గం. నుండి 9.00 వరకు**

## ప్రతిభామూర్తి జీవితకాల సాధన పురస్కార సభ

ప్రతిభామూర్తి పురస్కార గ్రహీత

## శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రిగారు

అధ్యక్షులు : **శ్రీ బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం**
ఫాక్టరీ మేనేజర్, ఐ.టి.సి.లిమిటెడ్, చీరాల విభాగం

ముఖ్యఅతిథి : **శ్రీమతి దగ్గుబాటి పురందరేశ్వరి**
గౌరవ సహాయక మంత్రివర్యులు,మానవ వనరుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం

ప్రత్యేక అతిథి : **డా॥ దగ్గుబాటి వెంకటేశ్వరరావు**, శాసన సభ్యులు, పర్చూరు

గౌరవ అతిథి : **శ్రీమతి బి.ఉదయలక్ష్మి**, ఐ.ఏ.ఎస్
కలెక్టర్, ప్రకాశం జిల్లా, ఒంగోలు

విశిష్ట అతిథి : **శ్రీమతి అంజలీ దేవి**, ప్రముఖ చలనచిత్ర నటి

### పురస్కారోత్సవం

ప్రశంసాపత్రం, రూ.1,00,000 నగదు బహూకరణ

సన్మానకర్తలు : ఎ.వి.కె.ఫౌండేషన్ వ్యవస్థాపకులు

**రా. 9.00 గం॥**

కథా-నాటిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ

**రా.9.30 గం॥**

**గయోపాఖ్యానం** (పౌరాణిక నాటకం)

సమర్పణ: శ్రీ మీగడ రామలింగస్వామి - విశాఖపట్నం

**రా. 10.45 గం.లకు - వందన సమర్పణ**

నాలుగురోజుల కార్యక్రమాల వ్యాఖ్యాత: **డా॥ కె.వి.సత్యనారాయణాచార్య**

---

## అజో-విభొ-కందాళం ఫౌండేషన్ ఆశయం

అప్పాజోస్యుల-విష్ణుభొట్ల ఫౌండేషన్ స్థాపనాశయం ఏమంటే ప్రతిభామూర్తులైన తెలుగువారిని సత్కరించుకోవడం. వారు ఏ రంగాలకు చెందినవారైనా ఉపజ్ఞాన్వితమైన ప్రతిభను ఆవిష్కరించినవారైతే వారికి చంద్రుడికో నూలుపోగు సమర్పించినట్లు వారి జీవితకాల కృషిని గుర్తించి గౌరవిస్తున్నట్లు ఒక సభ జరపడం, సన్మానపత్రం సమర్పించడం, జ్ఞాపికలతో గౌరవించడం, ఉడతాభక్తిగా నగదు కూడా కొంత అర్పించి సత్కరించడం.

అత్తాకోడళ్ళు మమేకంగా ఉండడం సృష్టి మొదలైననాటి నుంచీ ప్రశ్నార్థకమేననిపిస్తుంది. లక్ష్మీదేవి అనుగ్రహించిన వారిని సరస్వతీదేవి అనుగ్రహించదు. ఇందుకు లక్ష్మీదేవి కూడా ప్రతిస్పర్ధిస్తూనే ఉంది. కళాకారులు, అత్యుత్తమ సాహిత్య సృష్టి చేసినవారు, తమ మాటచే ఆటచే పాటచే జగత్తును ఉర్రూతలూపగలిగినవారూ నిత్యజీవితంలో కనీస సుఖ సౌకర్యాలకు నిరాలంబంగా ఉండడం అనాదిగా నడుస్తున్న చరిత్ర. వారి ప్రతిభకు, వారి సృజన శక్తికి, లోకానికి వారు చేకూర్చే వినోదానందాలకు కాస్తో కూస్తో కూడా ప్రతిఫలం పొందనివారూ, ప్రతిస్పందన ప్రోత్సాహం అందనివారూ, తమకు చెందవలసిన మెప్పుదల ఆశించలేనివారూ, ఆశించిన దానికి చేరువ కాలేనివారూ ప్రతి దేశంలో, ప్రతి కాలంలో ప్రతి భాషా సాహిత్య జగత్తులో ఉంటూనే ఉంటారు. అప్పుడున్నారు, ఇప్పుడున్నారు. అటువంటి వారిని చేతనైన రీతిలో గుర్తించి తమ కృతజ్ఞతను వెల్లడించుకోవడం ప్రతిదేశంలోనూ సాహిత్య ప్రియుల, ఉత్తమ సంస్కారాభిమానుల ధర్మం, అది వారు నెరవేర్చవలసిన కర్తవ్యం.

ఆత్మ శ్లాఘనం కోసం కాదు అప్పాజోస్యుల-విష్ణుభొట్ల-కందాళం ఫౌండేషన్ ఆవిర్భవించింది. ఆర్తితో, తన భాషా సంస్కృతుల వేత్తలను, గొప్ప కళాకారులను అర్చించుకోవాలన్న తపనతో రూపుదిద్దుకొని పన్నెండేళ్ల కింద తన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. తమ తమ కళా సాహిత్య సామాజిక సేవా రంగాలలో అత్యున్నతమైన కృషి చేసిన వారిని వినమ్రంగా మమత్వంతో సత్కరిస్తున్నది. అజో-విభొ-కందాళం స్థాపకుల కంటే, ప్రవర్తకుల కంటే సంపన్నులు సమర్థులు, వదాన్యులు, అభిరుచి నిర్దేశకులు తెలుగు వారిలో ఇంటా బయటా ఎందరో వున్నారు. అటువంటి వారికి ఉత్సాహం కలగడానికి వారు ముందుకు వచ్చి ఇటువంటి కార్యక్రమాలు మరింత చేపట్టడానికి, సాహిత్య వేత్తలను, కళాశీలురను మరింత గౌరవించడానికి తమ కృషికి నాంది పూజగానైనా ఉపకరించగలదని అజో-విభొ-కందాళం వారి అభిమతం, వినయపూర్వకమైన అభిలాష. 'చెలమైన మేలు కాదా జలనిధి అంబోధికన్న గువ్వల చెన్నా' అన్నదే అజో-విభొ-కందాళం వారి ఆంతర్యం.

గతానికీ, ఆగతానికీ సుకర సుందరమైన అనుసంధాన సంస్కార దృష్టి సాహిత్యానికి అత్యంత అవసరమని అజో-విభొ-కందాళం భావిస్తున్నది. మేధకూ, హృదయానికీ సుందరమైన తాదాత్మ్యాన్ని అభిలషిస్తున్నది. ఆ దిశగా జరిగే కృషిని ఆదర్శీకరిస్తున్నది. ఉడతాభక్తిగా తమ పనికి ఉపక్రమిస్తున్నది. శ్రమిస్తున్నది. వినడం కన్నా చూడడం ఎక్కువ ప్రభావశీలం అన్నారు శ్రీ రామకృష్ణ పరమహంస. చదవడం కన్నా చూడడం త్వరితగతిని ఫలితాలనిస్తుందని లోకానుభవం. అందువల్ల నేటి సామాజిక పరిస్థితులను ప్రతిఫలనంచేసే సమస్యలను, సంఘర్షణలను, దృశ్యప్రక్రియా రూపకమైన నాటికలను ప్రతి సంవత్సరం ప్రోత్సహిస్తున్నది ఫౌండేషన్. నాలుగు రోజులపాటు జరిగే అజో-విభొ-కందాళం ఫౌండేషన్ ఆనువార్షిక కళా సాహిత్య సాంస్కృతికోత్సవాలలో భాగంగా మూడు రోజులు సమకాలీన సమాజాన్ని ప్రభావితం చేస్తున్న జీవన వాతావరణాన్ని ప్రతిబింబించే నాటికలను ప్రోత్సహించి రాయించి ప్రదర్శన పోటీలను నిర్వహిస్తోంది. వీటికి ప్రత్యేకమైన పురస్కారాలందిస్తోంది.

ఇక తమ తమ ప్రతిభా వికాస కళారంగంలో అరవై డెబ్భై ఏళ్ళుగా కృషిచేసిన సాహితీమూర్తులు, కళాస్రష్టలు, పరిపాలనాధికార సమాజసేవాశీలురు, దేశహితైక తత్పరులు వంటి వివిధ రంగాలలో తమదైన ముద్రను, శైలిని, ప్రజ్ఞను ఆవిష్కరించిన- వారిని సమ్మానించడం ధ్యేయంగా చూసుకుంటూ ఆ పనిని నిర్వహిస్తున్నది. తెలుగు జాతి, తెలుగు సంస్కృతి భారతదేశంలో అత్యంత ప్రాచీన జాతులలో, తెగలలో భాషా సంస్కృతుల పరిగణనలో ఒకటిగా గుర్తింపు పొందింది. బాగా తెలిసిన చరిత్ర కూడా రెండు వేల ఏళ్లనాటిది వాళ్ళది.

కాబట్టి తెలుగువారు తమ వారసత్వాన్ని, ప్రత్యేకతను, ప్రతిభను చాటుకోవడంలో, నిలబెట్టుకోవడంలో, గుర్తించుకోవడంలో ఎప్పుడూ నిమగ్నులై ఉండడం అభిలషణీయమే కాని అసమంజసం కాదు.

### 2007 ప్రతిభామూర్తి పురస్కార గ్రహీత

# మాన్యశ్రీ శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రిగారి

### సంక్షిప్త పరిచయం



వివిధ రంగాలలో సమాజానికి విశిష్ట సేవలు అందించి, మానవాభ్యుదయానికి, సమాజశ్రేయస్సుకి, సర్వతోముఖాభివృద్ధికి, సంస్కృతీ సంప్రదాయాల పరిపోషణకు తమ శక్తియుక్తులను సద్వినియోగం చేసిన ప్రతిభామూర్తులను గుర్తించి, ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క రంగానికి చెందిన మహామనీషికి జీవితకాల సాధన పురస్కారంగా, లక్ష రూపాయల నగదు పారితోషికం ఇచ్చి, యీ ఫౌండేషన్ వారు సత్కరిస్తున్నారు.

సాహిత్యం, కళలు, సమాజసేవ, ఇలా ఒక్కొక్క ఏడాది ఒక్కొక్క రంగాన్ని ఎంచుకుని యీ సంస్థ 2007వ సంవత్సరానికి అభినయ, ఆధ్యాత్మిక రంగాలను ఎంచుకుంది.

అభినయ రంగంలో ప్రేక్షకుల ఆశీస్సులతో రాణించి-ప్రస్తుతం ఆధ్యాత్మికరంగంలో భక్తులకు ఆశీస్సులనందిస్తూ ప్రకాశిస్తున్న తెలుగు వెలుగు, అమోఘ ప్రతిభామూర్తి శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రి గారిని ఈ ఏడాది ప్రతిభామూర్తి పురస్కారానికి ఎంపిక చేయటం జరిగింది.

చీరాలలో 2007 జనవరి 7వ తేదీన జరగబోయే సభలో శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రి గారికి యీ పురస్కారం అందించబోతోంది ఫౌండేషన్.

తెలుగు నాటక రంగంలో, తెలుగు చలనచిత్ర రంగంలో.. రెంటిలోనూ తన అసమాన నటనా ప్రతిభతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రి-గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా దాచేపల్లి గ్రామంలో ది. 24-9-1921 న జన్మించారు. వీరి తండ్రి శ్రీ శంకరయ్య, తల్లి శ్రీమతి రత్నమ్మ. బతుకుతెరువు కోసం ప్లీడరు గుమాస్తాగా గుంటూరు వచ్చి స్థిరపడి - 1935 లో స్త్రీ పాత్రధారణతో నాటకరంగ ప్రవేశం.

1941 లో గుంటూరులోనే స్టార్ థియేటర్‌ని స్థాపించి నాటక ప్రదర్శనలివ్వసాగారు.

రంగస్థలం మీద మయసభలో దుర్యోధన పాత్రకు తన నటనాప్రతిభతో ఒక ప్రత్యేక మన్ననని కల్పించిన అభినయసామ్రాట్ శ్రీ ధూళిపాళ - భీష్మ సినిమాతో సినిమారంగ ప్రవేశం- సినిమా రంగంలో సుయోధన, రావణ, మైరావణ, శకుని వంటి దుష్ట పాత్రల్లో విషం కుమ్మరించిన కళ్ళతోనే గయుడిగా, హరిదాసుగా, సాంఘిక చిత్రాల్లో మధ్యతరగతి సంసారిగా, సాత్త్వికాభినయాన్ని ప్రదర్శించి ప్రేక్షకులని రసప్లావితం చేసిన ప్రజ్ఞాశాలి శ్రీ ధూళిపాళ. తెలుగు నాటకరంగానికే కాక, తమిళ నాటకరంగాన కూడా విశేష పేరు ప్రఖ్యాతులు గడించిన తెలుగు తేజం శ్రీ ధూళిపాళ.

"నడిప్పిళ్ పులి నడత్తళ్ పసువు".. (నటనలో పులి, నడతలో (జీవితంలో) గోవు) అని తమిళ పత్రికల పతాకశీర్షికల ప్రశంసలందుకున్న మహానటుడు శ్రీ ధూళిపాళ.

తెలుగు విశ్వవిద్యాలయం వారిచే "తెలుగు వెలుగులు" - 'ఉగాది పురస్కారం'

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాటక అకాడమీ వారిచే - 'నాటక కళా ప్రపూర్ణ'

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే 'ఆత్మగౌరవ పురస్కారం"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే "బాంధవ్యాలు" చిత్రంలో నటనకు ఉత్తమ నటుడి బహుమతి.

ఇంకా అనేక ప్రముఖ సాంస్కృతిక సంఘాలచే సన్మానాలు, సత్కారాలు, బిరుదులు ఎన్నో, ఎన్నెన్నో అందుకున్న "కళా సరస్వతి" శ్రీ ధూళిపాళ.

నటరాజసేవలో తరించిన యీ రంగస్థల చలనచిత్ర అభినయ ఋషి, ప్రస్తుతం అభినయరంగాన్ని వదిలి ఆధ్యాత్మిక సేవలో విహరిస్తూ, వేలుపుకి వేదనకు మధ్య అంతరాన్ని శోధిస్తున్న జ్ఞాని. వెరసి తెలుగు నేల ప్రభవించిన మరో శ్రీరామసేవామారుతం శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రి.

అందుకే అజో-విభో-కందాళం ఫౌండేషన్ **(USA)** 2007 ప్రతిభా పురస్కారాన్ని వీరికి అందించటాన్ని తమ అదృష్టంగా భావిస్తోంది.

---

## ఇంతవరకు ఈ పురస్కారం అందుకున్నవారు

| | | |
|---|---|---|
| 1994-నాట్యావధానం | : | శ్రీ ధారా రామనాథశాస్త్రి |
| 1995-రంగస్థలం | : | శ్రీ పీసపాటి నరసింహమూర్తి |
| 1996-కథానిక | : | శ్రీ మధురాంతకం రాజారాం |
| 1997-నవల | : | శ్రీ మహీధర రామమోహనరావు |
| 1998-పత్రికారచన | : | శ్రీ నండూరి రామమోహనరావు |
| 1999-లలిత సంగీతం | : | శ్రీమతి రావు బాలసరస్వతీదేవి |
| 2000-వచన కవిత | : | శ్రీ తిక్కవరపు పట్టాభిరామిరెడ్డి(పఠాభి) |
| 2001-సంగీత సాహిత్యాలు | : | శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు |
| 2002-సామాజిక-సాంస్కృతికసేవ | : | శ్రీ పి.వి.నరసింహారావు |
| 2003-సాహిత్య చరిత్ర | : | శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తి |
| 2004-సామాజిక-వైద్యసేవ | : | శ్రీ కాకర్ల సుబ్బారావు |
| 2005-సామాజిక విద్యాసేవ | : | శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తిరాజు |
| 2006-జానపద గేయ సాహిత్యం | : | శ్రీ బిరుదురాజు రామరాజు |

## 2007 - PROGRAMME COMMITTEE

| | |
|---|---|
| **HONORARY CHAIRMAN** | Dr.Rayani Hanumantharao, *Chirala* |
| **CHAIRMAN** | C.Satyanarayana Sarma, *Chirala* |
| **PRINCIPALCOORDINATOR** | Purna Satyam, *Chirala* |
| **CONVENER** | Dr. D.S.N. Murthy, *Hyderabad* |
| **SEMINAR COORDINATION** | Y.S.Krishneswararao, *Ponnur.* |
| **RECEPTION** | Vadali Radhakrishna, *Chirala.*<br>R.Koteswararao, *Chirala*<br>Kakaraparthi Venkateswrarlu, *Chirala*.<br>K.S.N.Sarma, *Chirala.* |
| **STAGE MANAGEMENT** | Ch.Krishna Prasad, *Visakhapatnam*<br>G.T.V.Saibaba, *Hyderabad.*<br>Sagiri Narendra, *Chirala*<br>Dasari Venkata Suresh, *Chirala*<br>G.Brahmaiah, *Chirala*<br>K.Dhanunjaya, *Chirala* |
| **HOSPITALITY** | Yellasiri Seshaiah, *Chirala.*<br>K.Sunbbulu Pantulu, *Chirala.*<br>A.Akkireddy, *Chirala.*<br>K.Nageswararao, *Chirala*<br>K.V.Ramana Murthy, *Visakhapatnam*. |
| **TRANSPORTATION** | S.Sarparaj, *Chirala*<br>Prudhivi Venkateswarlu, *Chirala.*<br>S.Taraka, Chirala<br>S.N.Sai, *Chirala*<br>G.V.G.Sankar, *Hyderabad* |
| **LOCAL ARRANGEMENTS** | I.V.Achary, *Chirala.*<br>R.Bhanuprakash, *Chirala*<br>Nasika Chandrasekhar, *Chirala.*<br>Sudana Prasad, *Chirala* |
| **PUBLIC RELATIONS** | Dr. G.B.R.K. Sastry, *Hyderabad*<br>M.Luka, *Chirala*<br>Pingela Bharanirao, *Chirala*<br>M.Gandhi, *Chirala*<br>Goli Hanumantharao, *Chirala.* |
| **AVKF PUBLICATIONS** | K. Janakiramacharya, Hyderabad |

Ph: 040-64512224, 98491 23304, 98491 62538, 94402 42069, 98661 03010

## అజో-విభొ-కందాళం ఫౌండేషన్ ప్రచురణలు

| | |
|---|---|
| యువ నుంచి యువ దాక | : శ్రీ ఇంద్రగంటి శ్రీకాంతశర్మ: సంపాదకుడు |
| హంపీ నుంచి హరప్పా దాక | : శ్రీ తిరుమల రామచంద్ర |
| పద్య కవితా పరిచయం | : శ్రీ బేతవోలు రామబ్రహ్మం |
| ఇది కల్పవృక్షం | : శ్రీ వడలి మందేశ్వరరావు |
| కథా యాత్ర | : శ్రీ మధురాంతకం రాజారాం |
| మరపురాని మనీషి | : శ్రీ తిరుమల రామచంద్ర |
| 116 గొప్ప తెలుగు సినిమాపాటలు | : భరాగో : సంకలనం |
| సాహితీ వైజయంతి | : శ్రీ అక్కిరాజు రమాపతిరావు : సంపాదకుడు |
| ఉన్నమాట | : శ్రీ యం.వి.ఆర్.శాస్త్రి |
| ఏది చరిత్ర? | : శ్రీ యం.వి.ఆర్.శాస్త్రి |
| వ్యాసగౌతమి | : శ్రీ బేతవోలు రామబ్రహ్మం |
| నాట్యావధానం | : శ్రీ ధారా రామనాథ శాస్త్రి |
| నేను,ఆంధ్ర విశ్వవిద్యాలయము | : శ్రీ వి.వి.రామనాథం |
| మృచ్ఛకటికం | : శ్రీ బేతవోలు రామబ్రహ్మం |

ఇవి కాక, అజో-విభొ-కందాళం నాటికల సంపుటాలు,
ప్రతిభా వైజయంతి-అభినందన వార్షిక విశేష సంచికలు మొదలగునవి.